విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి నెం. 11
మంగళవారం 30, డిసెంబర్ 2025

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా 'పడాల'

- జిల్లాకు సముచిత స్థానం

విశాలాంధ్ర-ఆమదాలవలస: కడపలో ఇటీవల జరిగిన 79వ రాష్ట్ర కౌన్సిల్ ఎన్నికల్లో జిల్లాకు సముచిత స్థానం కల్పించినట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేడాడ ప్రభాకర్‌రావు, గురువు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లావేరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుడుమూరులో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పడాల తమ్మి నాయుడు రాష్ట్ర కార్య దర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జిల్లా సంఘ బలోపేతానికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ్మి నాయుడు గతంలో జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఉందని, అలాగే రాష్ట్ర సంఘంలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడని, ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం జిల్లా శాఖకు మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. ఉపా ధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకై ఆయన సహ కారంతో జిల్లా శాఖ మరింత చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లాకు గుర్తింపు గౌరవాన్ని ఇచ్చినం దుకు రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు నాథ రెడ్డి సాయి శ్రీనివాస లకు శ్రీకాకుళం జిల్లా శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయూ సీనియర్ నాయకులు ఎస్వి రమణమూర్తి, శ్రీనివాస్ పట్నాయక్, చింతల రామారావు తదితరులు తమ్మి నాయుడుకి అభినందనలు తెలిపారు.

ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించాలి

విశాలాంధ్ర-కవిటి: ఈ నెల 31 అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటి వెళ్లి అందజేయాలని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంపిణీలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ఫిర్యాదులు వస్తే తగిన చర్యలు తీసుకోవాలని పీడీవోలను సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వర ప్రసాదరావు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎం.జి,వో బి.వి.ఎస్.రెడ్డి, పిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులు ఇందిరా ప్రసాద్

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: గడిచిన రెండున్నర దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లాలో సామాజిక సేవకు చిరునామాగా గుర్తింపు గౌరవం పొందిన స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు గేదెల ఇందిరా ప్రసాద్ సమాజానికి అందించే సేవలు వెలకట్టలేనివని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకునిగా, న్యాయ వాదిగా, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్‌గా విభిన్న రంగాల్లో పనిచేస్తూ అలుపెరుగని బాటసారిలా నిత్యం ఏదో ఒక సామాజిక సేవలు చేస్తూ అందరి అభిమానాన్ని ఇందిరాప్రసాద్ సంపాదిం చారని కితాబిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో స్టార్ వాకర్స్ క్లబ్‌కు సామాజిక సేవల్లో ప్రథమ స్థానం దక్కడం పట్ల క్లబ్ ప్రతినిధులకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవలు అందిస్తూ ముందుకు సాగాలని హితవు పలికారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సుందరీకరణ, తేజోమూర్తుల విగ్రహాల ఆవిష్కరణ, రచ్చబండలు నిర్మాణం, వృద్ధులకు, విద్యార్థులకు, సిమ్మెంట్ బెంచీల ఏర్పాటు మొదలగు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి స్టార్ వాకర్స్ క్లబ్ సామాజిక సేవల్లో అగ్రగామిగా నిలవడం సిక్కోలు జిల్లాకు ఎంతో గర్వకారణం అని కేంద్ర మంత్రి కొనియాడారు.. అంతకన్నా ముందు ఇందిరా ప్రసాద్ దంపతులను ఎమ్మెల్యే శంకర్ తో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శాసపు జోగినాయుడు, గోలీ ఉమా మహేశ్వర రావు, ఎం. మల్లిబాబు, ఎండ మోహన్, గేదెల లక్ష్మీ, నేతల అప్పారావు, డాక్టర్ బోర బలరాం పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి దృష్టికి ఇచ్ఛాపురం సమస్యలు

విశాలాంధ్ర-కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా టీడీపీ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షులు పొందల కృష్ణారావులు కేంద్ర పౌర విమానయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలసి కోరారు. ఈ మేరకు సోమవారం శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో కవిటి మండల టీడీపీ నాయకులతో కలసిన వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం రైతులకు వంశధార, బాహుదానదుల అనుసంధానం ద్వారా సాగునీరు,గతంలో కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు తాగునీరు అందించి ఉద్దానం ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని, మీరు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ కోరిక మేరకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలని కోరారు.దీనిపై మంత్రి స్పందిస్తూ తప్పనిసరిగా ఆ పని చేసి రైతాంగానికి మేలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుల్లట. రాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు జి.ప్రకాష్ రావు, పి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్‌ను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సీతమ్మగుడి వద్ద వేస్తున్న లే అవుట్‌ను తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, కమీషనర్ ఐ.శ్రీనివాసులు ఇతర అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. సీతమ్మ గుడి ప్రాంతంలో వంశదార కాలువను ఆక్రమించి అనధికారికంగా లే అవుట్ వేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు స్పందించి లే అవుట్ ప్రాంతాన్ని సర్వేయర్లతో కలిసి పరిశీలించారు. దీనికి సంబంధించి వంశదార కాలువ గట్టు కొలతలు తీయగా గట్టులో సెంటు భూమి లే అవుట్లో కలసినట్లు గుర్తించారు. వంశధార స్థలాన్ని విడిచిపెట్టి లేఅవుట్ వేయాలని మార్కింగ్ ఇవ్వడంతో లే అవుట్ యాజమాని దానికి అంగీకరించారు. అదే విధంగా సీతమ్మ గుడి వద్ద బెంచీలు తొలగించినట్లు వచ్చిన ఆరోపణలపై యాజమానికి అధికారులు నిలదీయగా వారం రోజులలో వాటిని యధాస్థానంలో ఏర్పాటు చేస్తామని యాజమాని అధికారులకు తెలిపారు. ఈ పరిశీలనలో టౌన్, మండల సర్వేయర్లు చలపతిరావు, గిరి, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వైకుంఠ ఏకాదశి వంటి అత్యంత పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను ఆదేశించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనాన్ని సాఫీగా, సులభంగా చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా క్యూలైన్ల పకడ్బందీ నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎక్కడా తోపులాటలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, భక్తుల ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు దేవాదాయ శాఖ, మున్సిపల్ అధికారులు సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ప్రశాంతమైన, భక్తి భావంతో కూడిన దర్శన అనుభూతి కల్పించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

స్కూల్ స్వీపర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.తిరుపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్కూల్ స్వీపర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.తిరుపతిరావు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన స్కూల్ స్వీపర్ల జీతాలు పెరగడం లేదని, జీవితాలు మారడం లేదన్నారు. తరాలు మారుతున్న వీరి తల రాతలు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేదని, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ మున్సిపాల్టీల్లో ఇస్తున్న విధంగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. లేనియెడల భవిష్యత్ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి.శిరీషా, షేక్ భాను, కుమారి, వి.కృష్ణవేణి, తవిటమ్మ, జయ, పార్వతి, అన్నపూర్ణ, రత్నకుమారి, వరలక్ష్మి, రోజా, పార్వతమ్మ, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల సవరణ బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం సం. 2025 - 26 సంవత్సరం సవరణ బడ్జెట్, సం. 2026 - 27 సంవత్సర అంచనా బడ్జెట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కిల్లి రమాదేవి అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎమ్.పావని ప్రవేశపెట్టారు. ప్రారంభ నిలువ, ఆదాయం, వ్యయం, ముగింపు నిల్వలను వివరించారు. గత నివేదికలో మిగులు నిలువలు రూ. 26,14,200 కాగా సవరణ ద్వారా రూ.26,64,200 గాను సం. 2026-27 సంవత్సరం అంచనా మిగులు రూ.27,15,200/- గా అంచనా వేశారు. ప్రస్తుత సం. ఆదాయం రూ.53.95 కోట్ల రూపాయలుగా సవరణ అంచనాలు వేయగా సం. 2026-27 అంచనా రూ.58.01 కోట్లగా అంచనా వేశారు. కేటాయింపులు వివరాలు అభివృద్ధి పనులకు 23 శాతం, హరిజన సంక్షేమానికి 15 శాతం, గిరిజన సంక్షేమానికి 06 శాతం, స్త్రీ, శిశు సంక్షేమానికి 15 శాతం, కార్యాలయం నిర్వహణకు 15 శాతం, మంచినీటి సరఫరాకు 12 శాతం, కంటింజెంట్ 04 శాతం, వ్యవసాయ, ఆరోగ్య, విద్య, పశు సంరక్షణ మరియు సంక్షేమ కోసం 10 శాతం ఖర్చు చేయనున్నట్లు తెలియపరిచారు. మండల ప్రజా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు కిల్లి రామాదేవి అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిల్లి వెంకట సత్యనారాయణ, స్థానిక తహశీల్దార్ మధుసూదన్ రావు, మండల అధికారులు, మండల పరిషత్ సభ్యులు, మండల సెక్రెటరీ బృందం పాల్గొన్నారు.

కవి, జర్నలిస్ట్ నల్లి ధర్మారావుకు 'శ్రమ' అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సిఐటియు అఖిలభారత మహాసభల నేపథ్యంలో విశాఖపట్నం ఏయూ ఆవరణలో ప్రారంభమైన శ్రామిక ఉత్సవాల్లో ఆదివారం ఉదయం ప్రముఖ కవీ, జర్నలిస్ట్ నల్లి ధర్మారావుకు 'శ్రమ' అవార్డును ప్రధానం చేశారు. శతాధిక కవులు, రచయితల శ్రమగానం పేరుతో శనివారం ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు సీనియర్ సంపాదకులు, సామాజిక, రాజకీయ విశ్లేషకులు, సాహితీవేత్త తెలకపల్లి రవికి తొలి అవార్డును అందించారు. రెండో రోజు నల్లి ధర్మారావుకు, కళింగాంధ్రకు చెందిన మరో ప్రముఖ కవి గంటేడ గౌరు నాయుడుకు ప్రకటించారు. ఇద్దరూ కళింగాంధ్రకు సుపరిచితులే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ప్రజా కవుల్లో ఒకరిగా గుర్తింపు పొంది, గుర్రం జాషువా అవార్డు వంటి ప్రతిష్టాకరమైన కొన్ని అవార్డులు ధర్మారావు లభించాయి. ఉత్తమ జర్నలిస్టుగాను ఆయనకి అవార్డులు వచ్చాయి. కవి, రచయితగా నాలుగు దశాబ్దాలకు పైగా ఆయన ప్రజల పక్షాన కవితలు, పాటలు రచిస్తున్నారు. కళింగాంధ్ర సమస్యలు, ఆవేదనలపై జర్నలిస్టుగా వ్యాసాలు రాస్తున్నారు. తుది శ్వాస వరకు తన కృషి ఈ మార్గంలోనే కొనసాగుతుందని అవార్డు తీసుకున్న తర్వాత, అదే వేదికపై ధర్మారావు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళింగాంధ్రకు చెందిన ప్రముఖ కవులు, రచయితలు, గాయకులు పాల్గొన్నారు. ధర్మారావు కూడా తను రచించిన కొన్ని పాటలు ఆలపించారు. ఆయనకు ప్రతిష్టాత్మకమైన అవార్డు లభించినందుకు జర్నలిస్టులుగా తమకు చాలా ఆనందంగా ఉందని విశాఖ, ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ ఆదినారాయణ, శ్రీకాకుళం జిల్లా సీనియర్ నాయకులు ఎన్ ఈశ్వరరావు, కార్యక్రమానికి హాజరైన వివిధ పత్రికల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రజా సంఘాల సీనియర్ నాయకులు, న్యాయవాది బొడ్డేపల్లి మోహనరావు కూడా ఆనందం

- జర్నలిస్టు సంఘాల హర్షం

కవి, జర్నలిస్ట్ నాయకులు నల్లి ధర్మారావుకు ప్రతిష్టాత్మకమైన 'శ్రమ' అవార్డు లభించినందుకు ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి.మహారాణా, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెండి నర్సింగరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ జగదీష్, ససపల రమేష్, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్.నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, వాసు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

27న శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర

విశాలాంధ్ర-రణస్థలం: శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర జనవరి 27 నుంచి 29 వరకు మూడురోజులు జరగనుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని కమ్మసిగడాంలో శ్రీ మహాలక్ష్మి తల్లి కమ్మ వారి కళ్యాణ మండపంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర సక్రమంగా జరిపించేందుకు జాతర మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి ఎవరు ఏ పనులు చేయాలి, కల్చరల్ ప్రోగ్రాం, జాతర అభివృద్ధి తదితర పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వెలిచేటి రామకృష్ణ, వెలిచేటి తేజ, కోశాధికారి వెలిచేటి రాజశేఖర్, కార్యదర్శులు మన్నె లక్ష్మీప్రసాద్, వెలిచేటి సురేష్ కుమార్, వెలిచేటి మురళీధర్, సిహెచ్.వి.రాజేష్, వెలిచేటి రాయుడు, మన్నె కృష్ణానందం, వి.జె.ఎస్.ఎల్.పి.మౌళి, మన్నె తాతీయులు, సత్యనారాయణ, బొట్ల రాంబాబు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

43 మంది కార్యకర్తలకు ప్రశంస పత్రాలు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: టీడీపీ పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. సోమవారం పాతపట్నం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 43 మంది టీడీపీ కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే అన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు దారపు ధిల్లే శ్వర రావు ఉపాధ్యక్షులు ఎస్ గోవిందా రావు హిర మండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా.. పోతు రాజు శ్రీధర్, పి.అప్పలరెడ్డి, కోర్న్ మన్మధరావు తదితరులు ఉన్నారు.

సోంపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర - సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీలో ఈవో శాంతకుమారి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. తన ప్రత్యక్ష పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బందితో కలిసి వీధిలో రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలను పూర్తిగా తొలగించేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు. అన్ని వీధుల్లోనూ కాలువల్లో పేరుకుపోయిన కూడికను తొలగించి వాటిని గ్రామ శివారు నగల డంపింగ్ యార్డ్‌కు వెంటనే తరలిస్తున్నారు.

సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా మహర్షి కాన్వెంట్ నుంచి బోర్గం వెళ్లే రాదారికి ఇరువైపులా అలాగే బిర్సాడ మీదుగా కంచిలి ఫ్లైఓవర్ వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే శ్రీశైన వీధి బీన వీధిలలో కాలువల్లో పూడికను పూర్తిగా తొలగించి శుభ్రపరిచినట్టు ఈవో శాంతకుమారి పేర్కొన్నారు.

సుస్థిర సాంకేతికతతోనే పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: సుస్థిర శక్తి సాంకేతికతతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని డెన్మార్క్ బేస్డ్ ఆర్గనైజేషన్ డానిష్ ఎలక్ట్రికల్ ఇనుస్ట్రుమెంటు పరిశ్రమ ప్రతినిధి తూనుగుంట్ల ప్రభాకర్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో సోమవారం సుస్థిర శక్తి సాంకేతికతలో సవాళ్లు, అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సౌర, పవన, జలవిద్యుత్, భూఉష్ణ, బయోమాస్ వంటివి పర్యావరణం రక్షణకు వీలుంటుందన్నారు.

కార్బన్ ఉద్గారాలను తగ్గించి శుభ్రమైన భవితను నిర్మించవచ్చున్నారు. కృత్రిమ మేధ, బ్లాక్చైన్ వంటివి ఎనర్జీ మేనేజ్మెంటు మెరుగు పరుస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ యోజన, గ్రీన్ ఎనర్జీ కారిడార్ వంటి కార్యక్రమాలు అమలుచేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి ఇప్పిలి కిశోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే నైతిక విలువలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థి దశలోనే నైతిక విలువలు అలవర్చుకోవాలని విద్యా వికాస్ సేవా సమితి కార్యనిర్వాహకులు బొడ్డ అయ్య బాబు అన్నారు. విద్యా వికాస సేవా సమితి జిల్లా వారి ఆదేశాలు మేరకు మండలంలోని స్థానిక సంబాన వీధి సమీపంలో ఉన్న యోగ బిల్డింగ్ ఆవరణంలో వివిధ పాఠశాలలోని చదువుతున్న 6, 7, 8 తరగతి విద్యార్థులకు సంక్షిప్త రామాయణం పుస్తకంనందలి అంశంతో వ్రాత క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు అరుణ విద్యాలయం, ఆదర్శ హై స్కూల్, మదర్తెరిసా హై స్కూల్, అమ్మ ఒడి హై స్కూల్, జెడ్పిజిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు సుమారు 260 మంది ఈ పోటీలలో పాల్గొన్నారని కార్య నిర్వాహకులు అయ్యబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలలో నైతిక విలువలు పెంపొందించేందుకు రామాయణం, భారతం, భాగవత, భగవత్ గీత మొదలగు ప్రాచీన గ్రంథాలయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ స్థానం డి.జైప్రకాష్ నారాయణ (8వ తరగతి, మదర్ తెరిసా స్కూల్), ద్వితీయ స్థానం ఎస్.లక్షిత (7వ తరగతి మదర్ తెరిసా స్కూల్) తృతీయ స్థానం, వి.ఉదయ్ (6వ తరగతి అరుణ విద్యాలయం) కైవసం చేసుకున్నారు. ఆ విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు ఆకుల ప్రకాశరావు, సిఎస్ పట్నాయక్, డి.వీర స్వామి, గేదెల చంద్రశేఖర్, ప్రధాన హరిశ్చంద్రరావు, అనిశెట్టి చిట్టిన్న, గుజ్జు వెంకటరెడ్డి మాస్టారు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు కార్యనిర్వాహకులు అయ్య బాబు తెలిపారు.

జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు చర్యలు

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు: రాబోయే రోజుల్లో దేశంలోని ప్రతీ జిల్లా కేంద్రంలో సుపరిపాలన దక్షులు, దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహరి వాజ్‌పేయి విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయించినట్టు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. సోమవారం ఇక్కడ స్థానిక ఒక కళ్యాణ్ మండపంలో పార్టీ ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశంలో అయన మాట్లాడారు. దేశంలో ఎందరో నాయుకుల విగ్రహాలున్నాయని, వాజ్‌పేయి విగ్రహం ఎక్కడా లేకపోవడాన్ని బీజేపీ పార్టీ గుర్తించిందన్నారు. ఆయన పాలన దేశ ప్రజలకు గుర్తుండేలా విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొన్ని ఉపయోగ పడే సవరణలతో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, ఈ సవరణల వల్ల ఇక సంత్సరానికి కూలీలకు 125 పని దినాలు కల్పిస్తారన్నారు. కాగా కొత్తూరు మండలం వెంకటాపురం, మాధనా పురం, నిలకంతపురం. గ్రామాల నుండి 170 కుటుంబాలు వైసీపీని వీడి బీజేపీ పార్టీలో జేరారు. బీజేపీ కొత్తూరు మండల కమిటీ అధ్యక్షులు బూరాడ భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-పోలాకి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మినీ అంగన్వాడి కార్యకర్తలు గత ప్రభుత్వ హయాంలో 43 రోజులు ధర్నాలు దీక్షలను చూసి ఓదార్చి ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం కత్తిరివానిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నరసన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు మెయిన్ కార్యకర్తలుగా పదోన్నతి పొందినవారు పోలాకి 16, నరసన్నపేట 17, సారువకోట ప్రాజెక్ట్‌లో సారవకోట 11, జలుమూరు 3 మంది ఉత్తర్వుల కాపీలను ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన చేతుల మీదుగా అందజేసి ఆనందంతో అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విధుల్లో చేరి చిత్తశుద్ధితో పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నూతనంగా నియమకమైన అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే మహిళలకు, బాలింతలకు, చిన్నారులకు మంచి సేవలు అందజేయాలని, ఎవరు పట్ల దురుసుగా ప్రవర్తించొద్దని, మీరు అందించే సేవలే మిమ్మల్ని నలుగురిలో గుర్తింపునిస్తాయని కొనియాడారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యుదయానికి కట్టుబడి ఉందని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా భావించాలని వారికి అమ్మలుగా ఉండి బాగోలుగా చూసుకోవాలని మొదటి గురువు అంగన్వాడి కార్యకర్త అని బాధ్యత కార్యకర్తల పైన ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి మినీ అంగన్వాడీ నుండి మెయిన్ అంగన్వాడీ కేంద్రంగా మార్పు చేస్తూ తమ జీవితాలకు వెలుగు నింపిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసిపిఓ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నరసన్నపేట ప్రాజెక్ట్ అధికారిని శోభారాణి, సారవకోట అధికారిణి వంశీ ప్రియ, ఏసిడిపిఓ అనురాధ, యూనియన్ అధ్యక్షురాలు డి.సరోజిని, భాగ్యలక్ష్మి, టి.అమరావతి, పార్వతి, ఆర్.ఉష, కె.పద్మావతి, జి.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం, నరసన్నపేట

టెండరు నోటీసు

రేఖా నెం.340/2025-బి తే:27-12-2025ది

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం, నరసన్నపేట గ్రామ పంచాయతి నందుదిగువ సుదహరించిన షెడ్యులు-1 నందు చూపబడిన పనులను 2026-2027 (తే:01-04-2026ది నుండి తే:31-03-2027ది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనులు చేయుటకు టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి తే:05-01-2026 ఉదయం గం.11-00 నుండి మద్యాహ్నం గం.1-00 వరకు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద యీ దిగువ సంతకందారునిచే గానీ లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.3-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును మరియు షెడ్యుల్ టెండరుదారులు టెండరు షరతులకు లోబడి పాల్గొనవలెను.

షెడ్యులు-1(టెండరు)

వ.నెం	పని / సామాగ్రి వివరములు	పోస్టుల సంఖ్య	చెల్లించవలసిన టెండరు ధరావత్తు
1)	PWS గ్యాంగ్ మజ్దూర్లు-2	01	రూ.500/
2)	PWS పంప్ హౌస్ ఆపరేటరు కం వాచ్ మెన్-4	01	రూ.500/
3)	PWS పంప్ హౌస్ ఆపరేటరు కం వాచ్ మెన్-5 (దేవాది)	01	రూ.500/

షరతులు:- G.O.MS.No.57 PR&RD (Esst.III) Department Dated:13-02-2019లో నిబంధనలకు లోబడి గరిష్ట వేతనము రూ.10000/- మించకుండా టెండరు దాఖలు చేయవలెను మరియు గత సంవత్సరము / ప్రస్తుత సంవత్సరములో పని చేయు సిబ్బంది గరిష్ట వేతనముకంటే మించి కాంట్రాక్టు వేతనము ఉన్నట్లయిన సదరు మొత్తమునకు మించకుండా టెండరు దాఖలు చేయవలెను మరియు గ్రామ పంచాయతిలో ఇదివరలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించబడును.

టెండర్లు ఎట్టి కారణము చూపి గానీ, చూపకుండా గాని, వాయిద వేయుట గానీ, తిరస్కరించుటగాని, పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతికి, అందులకు సంబందించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

// సం.// పల్లి దాక్షాయణి
కార్యనిర్వహణాధికారి,
(పంచాయతి కార్యదర్శి), గ్రామ పంచాయతి, నరసన్నపేట

విశాలాంధ్ర
పేజీ: 2
శ్రీకాకుళం
మంగళవారం 30, డిసెంబరు, 2025

అభ్యుదయం సైకిల్ యాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర -సోంపేట: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్ యాత్ర సోమవారం సాయంత్రం సోంపేట మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా సోంపేట సర్కిల్ పోలీస్ అధికారులు సిబ్బంది చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు రాజకీయ నేతలు విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు ఇలా అన్ని వర్గాలు యాత్రకు ఘనంగా స్వాగతం పలికాయి. సోంపేట సీఐ మంగరాజు ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. టిడిపి నేతలు సూరాడు చంద్రమోహన్ మద్దిల నాగేశ్వరరావు తదితరులు హాజరై స్వాగతం పలికారు. అలాగే ఈ యాత్ర మామిడిపల్లి జంక్షన్ వద్దకు చేరుకోగానే రాజాం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ కాంతమ్మ ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా పాడిన పాటలు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులను అధికారులు అభినందించారు.

కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనలు రద్దు చేయాలి..

బలవంతపు భూ సేకరణ ఆపాలి..!

విశాలాంధ్ర -పలాస: ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్పోర్ట్ ప్రిన్సిపాలి రద్దు చేయాలని, బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలని కోరుతూ జనవరి 7నుండి 13 వరకు బాధిత గ్రామాల్లో మా ఊరు..మా భూములు కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని అదే విధంగా జనవరి 14న అన్ని గ్రామాలలో ప్రతిపాదిత కార్గో ఎయిర్పోర్ట్ పత్రాలను భోగిమంటల్లో వేసి దహనం చేయాలని కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం కాశీబుగ్గలో అధ్యక్షులు కొమర వాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు,న్యూ డెమోక్రసీ సహాయ కార్యదర్శి వంకల. మాధవరావు,లిబరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రామారావు, పోరాట కమిటీ కార్యదర్శి జోగి అప్పారావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి.మోహన్ రావు,జనశక్తి నాయకులు కోనేరు రమేష్ లు మాట్లాడుతూ కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో పచ్చని ఉద్దానంని ఎందుకు విధ్వంసానికి పూనుకుంటున్నారని కేంద్ర పౌర విమానయా శాఖ మంత్రి కింజరాపు .రామ్మోహన్ నాయుడుని వారు ప్రశ్నించారు. మూడుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న మీరు ఈ 11 సంవత్సరాల కాలంలో కిడ్నీ వ్యాధులు నివారణ కోసం ఏ రోజైనా మీరు చర్యలు తీసుకున్నారా జీడీకి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతాంగం తీవ్ర దోపిడీ గురవుతుంటే గిట్టుబాటు ధర కోసం ఒక్కరోజైనా కృషి చేశారా ఎన్నికల్లో జీడి బోర్డు ఏర్పాటు చేసి జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన మీరు ఎందుకు అమలు చేయలేదని వారు కేంద్ర మంత్రిని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూముల వరకు నీరు ఇస్తామని చెప్పి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేని పాలకులు అభివ ృద్ధి కోసం మాట్లాడ్డం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో కాకరపల్లిలో ముగ్గురిని బలిగొని 2020 ఎకరాలు సేకరించి మీరు ఎంత అభివ ృద్ధి చేశారు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు, ఆ భూమి ఇప్పుడు ఎవరి దగ్గర ఉంది ప్రజలకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి ప్రజలను నిరాశ్రయులుగా మార్చడమే అభివ ృద్ధా అని ప్రశ్నించారు .నేడు అభివ ృద్ధి ముసుగులో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని వారన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనలు వెంటనే ఉపసంహరించు కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు జుత్తు భూపతి,పౌర హక్కుల సంఘం నాయకులు పత్తిరి దానేషు, నల్ల పరుశురామ్, బడి సాంబమూర్తి,లోకనాదం, పుట్టి మోహనరావు,గుంటు పాపారావు,టి నాగేశ్వరరావు, టి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

555 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్పీ

- సుమారు రూ.86 లక్షల విలువైన 555 మొబైల్ ఫోన్లను రికవరీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు ఊరటనిచ్చే విధంగా, శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ సెయిర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా సుమారు రూ.86 లక్షల విలువైన 555 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సోమవారం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది. సెయిర్ పోర్టల్ ద్వారా 2025 సంవత్సరంలో 2,442 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో ఇప్పటివరకు సుమారు 1,390 మొబైల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేయడం జరిగింది. సోమవారం అందజేసిన 555 మొబైల్ ఫోన్లతో కలిపి ఈ ఏడాది మొత్తం 1,060 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగిందని, మిగిలిన 330 మొబైల్ ఫోన్లను కూడా రికవరీ చేసి త్వరలోనే బాధితులకు అందజేయనున్నట్లు జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డిమాట్లాడుతూ పోయిన మొబైల్ ఫోన్‌లో ఎవరైనా కొత్త వ్యక్తి సిమ్ కార్డు వినియోగించిన వెంటనే ఆ మొబైల్ ను ఈ పోర్టల్ ద్వారా ట్రేస్ చేయడం జరుగుతుందని,అలా గుర్తించిన ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు సెయిర్ పోర్టల్ ద్వారా మొత్తం 4,770 ఫిర్యాదులు స్వీకరించగా, గత ఏడాది (2024) వరకు 1,600 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.ప్రస్తుత ఏడాదిలో 1,060 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. మిగిలిన ఫోన్లను కూడా రికవరీ చేసి త్వరలోనే అందజేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా నమోదు చేసిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లలో సుమారు 60 శాతం ఫోన్లకు ట్రేసబిలిటీ ఉండగా, వాటిలో రికవరీ శాతం సుమారు 80 శాతం ఉందని, మిగిలిన 20 శాతం ఫోన్లను కూడా గుర్తించి రికవరీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ నిరాశ చెందకుండా వెంటనే సెయిర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలా చేస్తే ఫోన్ రికవరీ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నియంత్రణతో పాటు బాధితులకు న్యాయం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.

బాధితుల స్పందన...

అతి తక్కువ కాలంలోనే పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తమకు అందజేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభకు ప్రశంస...

దూర ప్రాంతాల్లో వినియోగంలో ఉన్న మొబైల్ ఫోన్లను గుర్తించడం, అధిక విలువ గల స్మార్ట్ ఫోన్లను అతి తక్కువ సమయంలో రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచినఅదనపు ఎస్పీలు కే.వి. రమణ, పి. శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ ఇమాన్యుయల్ రాజు పర్యవేక్షణలో, సైబర్ అండ్ ఐటీ సెల్ సీఐ టి. శ్రీను, ఐటీ అండ్ సైబర్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ గ ప్రత్యేకంగా అభినందించారు.

మరుగుదొడ్లు లేని ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అందించండి

- రోడ్లు సరి చేయాల్సిన బాధ్యత కార్యదర్శులుదే
- బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే పియుసి చైర్మన్ రవికుమార్

విశాలాంధ్ర -ఆమదాలవలస: ప్రభుత్వ కార్యాలయాలకు మరుగుదొడ్ల వివరాలను తెలియజేసే నివేదికను అందిస్తే అందుకు తగిన నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండల బడ్జెట్ సమావేశం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ నిధులను ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి కేటాయించడం జరిగిందని అందుకు తగిన వివరా లను తక్షణమే అందించాలన్నారు. ఒక్క యూనిట్ ఖరీదు 1,50,000 ఉంటుందని వివరించారు. మండలంలో వ్యక్తిగత 61 మరుగుదొడ్లను గ్రామీణ ప్రజలకు అందించినట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వివరించగా దీనికి మరుగుదొడ్లు లేని ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగంలో ఎస్ ఆర్ సి పేట, పీర్ సాహెబ్ పేట, సైలాడ, రామచంద్రాపురం తొగరాం పంచా యతీ పరిధిలో 18.25 లక్షలతో బోరుబావులతోపాటు మోటార్ కొన్ని గ్రామాలకు అమర్చమని వివరించారు. గత ప్రభుత్వ పాపాల కారణంగా గ్రామాల్లో అభివ ృద్ధి నిలిచిపోయిందని వాటిని తిరిగి ప్రారంభించేందుకు సాంకేతిక ఇబ్బందులు తొలగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని వివరించారు. జల్జీవన్ మిషన్ ద్వారా గతంలో చేప ట్టిన పనులు నిలిచిపోయాయని వాటిని నిర్వహించే గుత్తేదారు అందుబాటులో లేని కారణంగా ఎన్ అనిల్ రెడ్డి ప్రైవేట్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్ కాంట్రాక్ట్ ను రద్దు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అలాట్మెంట్ ఉన్న మేర కు 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎన్ఆర్ఈ జీఎస్ నిధులతో చేపట్టే పనులు తక్షణమే పూర్తి చేయాలన్నారు. మార్చిలోగా వివరాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంచాయతీల్లో ఉన్న రోడ్లను అభివ ృద్ధిపరిచే విధంగా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.2026- 27 అంచనా బడ్జెట్ 69592 రూపాయల మిగులు బడ్జెట్ను ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ను కూడా ఆమోదం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బి గోవిందరావు, ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి ఎంపీడీవో ఎంపిటిసిలు సర్పంచులు ఉన్నారు.

ప్రజా ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా ఫిర్యాదులు స్వీకరణ పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్)లో స్వీకరించే ప్రతి ప్రజా ఫిర్యాదుల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చట్ట పరిధిలో త్వరితగతిన విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి చెందేలా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు 57 ఫిర్యాదుదారులు నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా విని, పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ / జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే తెలియజేసి,చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిరీ?త కాల వ్యవధిలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా ఎస్పీ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీకరించిన మొత్తం 57 ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరిత కేసులు, ఆస్తి తగాదాలు, సివిల్ ఇతరత్రా అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పశుగణాభివృద్ధి సంఘం, రిలయెన్స్ ఫౌండేషన్ సౌజన్యముతో తిలారు పశు వైద్యాధికారి అధ్యక్షతన డా.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలం చలమయ్యపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశు వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ లఖినేని, పశుగణాభివృద్ధి సంఘం పశు వైద్యాధికారి డా.పేడాడ పద్మావతి ఆధత్వర్యలంలో 18 దూడలకు నట్టల నివారణ మందులు, 26 పశువులలో గర్భకోశవ్యాధులకు చికిత్సను అందించడం జరిగినది. 28 గొర్రెలు, మేకలకు గొర్రెలకు నట్టల మందులు, లివర్ టానిక్ మందులు, చిన్న పిల్లలకు దగ్గులకు, పారుడుకు మందులు ఇవ్వడం జరిగినది. అలాగే 68 పశువులకు గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది రిలయన్స్ ఫౌండేషన్ నుంచి ప్రతినిధులు జి. తిరుమలరావు, బి. లక్ష్మణరావులు పాల్గొన్నారు.

కేజీబీవీ పూర్వ విద్యార్థినికి డెప్యూటీ మేనేజర్ ఉద్యోగం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం పొన్నాడ కేజీబీవీ పూర్వ విద్యార్థిని ముద్దాడ జ్యోతిర్మయి ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్ గ్రేడ్ 1 గా ఎంపికైంది. ఈమె పొన్నాడలో 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంది. ఈమె హైదరాబాద్లోని గచ్చిబౌలి ప్రధాన శాఖలో డిప్యూటీ మేనేజర్ గ్రేడ్ 1గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం గ్రామానికి చెందిన లలితారెడ్డి, రామారావుల దంపతుల కుమార్తె అయిన జ్యోతిర్మయి ఇంటర్మీడియట్ విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కళాశాలలో, బీటెక్ తిర పతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చదువుకుంది. ఈమె తల్లి లలితారెడ్డి జి. సిగడాం కేజీబీవీలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. జ్యోతిర్మయి ఎంపిక పట్ల పొన్నాడ కేజీబీవీ ప్రిన్సిపాల్ సూర్యకళ, ఉపాధ్యాయినీలు అభినందించారు.

వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-టెక్కలి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఇందిరాగాంధీ కూడలి సమీపంలో ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, రాధా కాంత మఠం, పాత జాతీయ రహదారి, నంబాల పేట గ్రామాలలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలను సోమవారం టెక్కలి సిఐ అంబటి విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముక్కోటి పర్వదినానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారనే అంచనాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్ ఏర్పాట్లు, భక్తుల భద్రత, దర్శన సౌకర్యాలు, ట్రాఫిక్ సమస్యలు మరియు పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కోటబొమ్మాళి మార్కెట్ ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరిరావు, దల్లి ప్రసాద్, కీర్తి, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆధునిక సాంకేతికపై పట్టుసాధించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఏఐ, మాస్టరింగ్ ప్రాంప్ట్ వంటి ఆధునిక సాంకేతికతపై పట్టుసాధిస్తే ఉజ్వల భవిత ఉం టుందని కాగ్నిజెంట్ ఏఐ ల్యాబ్స్ (బెంగుళూరు) అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రితువర్థ దత్త అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో సీఎస్ఈ, ఏఐఎంఎల్ బ్రాంచ్లకు చెందిన విద్యార్థులకు ఏఐ, మాస్టరింగ్ ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ఫ్రమ్ కన్వర్షన్ ఏజెంటిక్ సిస్టమ్స్పు సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాంప్ట్ ఇంజనీరిం గ్రో.జనరేటివ్ ఏఐ. ఎల్వెల్వెం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే అధ్యాపకులకు ఏఐ ల్యాబ్స్, రోబోటిక్స్పు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చం ద్రశేఖర్ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళీమాత సేవా సమితి సభ్యులు వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం రామయ్య పుట్టుగలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్. నాగలక్ష్మీ ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నారు.చికిత్స కోసం చాలా వరకు వ్యయం చేశారు. ప్రస్తుతం డబ్బులు లేక ఏమి చేయాలో తోచక తల్లడిల్లుతున్న ఆమెకు సోమవారం ఇచ్ఛాపురం మండలం కేశుపురం గ్రామానికి చెందిన శ్రీ కాళీమాత సేవా సమితి సభ్యులు రూ.12 వేలు ఆర్థిక సాయంను అందజేశారు. మరింత మంది దాతలు, సేవా సంస్థలు, యువజన సంఘాలు ముందుకొచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని సేవా సమితి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: రాజపురం సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం 11కేవీ ఆర్డీఎస్ఎస్ పనులు చేయు నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలో గల వింధ్యగిరి, భైరిపురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తుశాఖ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. గృహ, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముఖ్యమంత్రిని కలసిన మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: సోమవారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ కొత్త సంవత్సరం సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు.

అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల163 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ వ ృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఇంటర్ స్కూల్ పెనకాక్ సిలాట్ 23 మంది ఎంపిక

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: ఈనెల 14న రెండోవ ఇంటర్ స్కూల్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో గౌతమ్ మార్షలాట్స్ విద్యార్థులు 60 మంది పాల్గొనగా రాష్ట్ర స్థాయికి 23 మంది ఎంపికైనట్లు కోచ్ గౌతమ్ కుమార్ తెలిపారు. అయితే ప్రత్యార్థులకు గట్టిపోటీ ఇచ్చారని అన్నారు. ఉత్తమ ప్రతిభకలిగిన విద్యార్థులకు జనవరి 29న ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగే అల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ పోటీలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. రెండువ ఏపీ స్టేట్ లెవల్ ఇంటర్ స్కూల్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో కోటబొమ్మాళికి చెందిన అట్ల జస్విన్, అట్ల కార్తికేయలు రెడు స్వర్ణం, 2 రజతం సాధించగా ఉప్పరపేట గ్రామానికి చెందిన చెన్నంచెట్టి శివబాలాజీ, చెన్నచెట్టి దీపికలు రెండు స్వర్ణం, రజితం పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ గౌతమ్ తెలిపారు.